


తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

The largest telugu daily news paper

హైదరాబాద్ 23-01-2025 గురువారం సంపుటి 1. సంచిక 171




Www.dailyreport Telugu.com

Hyderabad ,Vijayawada, Tirupati, Anantapur, Karimnagar, Suryapet, Sangareddy, Medak ,Siddipet ,Eluru, Kurnool , Warangal

# మంత్రి సీతక్కకు నిరసన సెగ..

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో మంత్రి

సీతక్కకు నిరసన సెగ

డంపింగ్ యార్డును తొలగించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేసిన స్థానిక బీజేపీ నాయకులు

బీజేపీ నాయకులను అడ్డుకున్న పోలీసులు

**డైలీ రిపోర్ట్,మేడ్చల్ ప్రతినిధి జనవరి 22 :**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు నిరసన సెగ తగిలింది. బుధవారం మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలో డంపింగ్ యార్డులో ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎం) యంత్రాన్ని ప్రారంభించేందుకు వచ్చిన ఆమెను స్థానికులు అడ్డుకున్నారు. డంపింగ్ యార్డును తొలగించాలంటూ ఎంతో కాలంగా తాము డిమాండ్ చేస్తుంటే.. ఇక్కడే మరో కొత్త యంత్రాన్ని ప్రారంభిస్తారా అంటూ ప్రశ్నించారు.డంపింగ్ యార్డు కారణంగా తాము, తమ పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా స్థానిక బీజేపీ నేతలు కూడా నిరసనకు దిగారు. మహిళలు పెద్దఎత్తున ఆందోళనకు దిగడంతో మంత్రి వారితో మాట్లాడారు. డంపింగ్ యార్డు సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అయినా ఆందోళనకారులు శాంతించకపోవడంతో మేడిపల్లి పోలీసులు చెదరగొట్టి అక్కడి నుంచి పంపించేశారు. స్థానికుల ఆందోళనల మధ్యనే మంత్రి సీతక్క ఐటీసీ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఎస్‌డబ్ల్యూఎం యంత్రాన్ని ప్రారంభించారు.






# జాల్గావ్‌లో రైలు ప్రమాదం



**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :**

మహారాష్ట్రలోని జాల్గావ్ జిల్లా పరందా రైల్వే స్టేషన్ సమీపంలో ఘోరం చోటుచేసుకుంది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న కొందరు ప్రయాణికులు బోగీకి నిప్పంటుకుందనే వదంతులతో కిందకు దిగారు. అటుగా వచ్చిన కర్ణాటక ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో 12 మంది అక్కడికక్కడే మృతిచెందగా.. 10 మంది గాయపడ్డారు. మృతుల్లో ఓ బాలుడు, ముగ్గురు మహిళలున్నారు. ఈ ఘటనపై జాల్గావ్ ఎస్పీ డాక్టర్ మహేశ్వర్‌రెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయన అందజేసిన వివరాల ప్రకారం.. జల్గావ్ నుంచి బయలుదేరిన పుష్పక్ రైలు సాయంత్రం 5 గంటల సమయంలో పరందా స్టేషన్ సమీపానికి రాగానే.. జనరల్ బోగీ చక్రాల వద్ద నిప్పురవ్వలు వచ్చి, పొగ రేగింది. దీంతో.. ఓ ప్రయాణికుడు "బోగీకి నిప్పంటుకుంది" అంటూ అరిచాడు. అది విని కంగారు పడ్డ ప్రయాణికులు చైన్ లాగారు.

పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు చక్రాల వద్ద నిప్పురవ్వలు

అగ్నిప్రమాదం అంటూ వదంతులతో

చైన్ లాగి కిందకు దిగిన 50మంది

అటుగా వచ్చిన కర్ణాటక ఎక్స్‌ప్రెస్ ఢీ

12 మంది అక్కడికక్కడే మృతి.. ఛిద్రమైన శరీరాలు

మరో 10 మందికి గాయాలు.. మహారాష్ట్ర జాల్గావ్‌లో ఘటన



## సికింద్రాబాద్ మాజీ ఎమ్మెల్యే పద్మారావు ను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు ,మాజీ డిప్యూటీ స్పీకర్

**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :**

ఉత్తరాఖండ్ పర్యటనలో అస్వస్థతకు గురై గుండెకు శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ చేరుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ని ఆయన నివాసంలో పరామర్శించడం జరిగింది.



# గోపనపల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్



**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :**

హైదరాబాద్‌లో విప్రో విస్తరణ.. స్వాగతించిన సీఎం రేవంత్ రెడ్డి.5000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలకు అవకాశం.విప్రో కంపెనీ హైదరాబాద్‌లో తమ క్యాంపస్ విస్తరించనున్నట్లు ప్రకటన.దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, విప్రో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీతో భేటీ.విప్రో లాంటి పేరొందిన సంస్థలకు తగిన మద్దతు ఇచ్చేందుకు, వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని వెల్లడి

తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
DAILY REPORT
గురువారం 23-01-2025



ప్రజా పాలన గ్రామ సభ కోసం తరలివస్తున్న గ్రామ ప్రజలు

ప్రజలు వారివారి సందేహాలు
మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ని అడుగుతున్న ప్రజలు

ప్రజల సందేహాలను విని వారికి సవివరంగా పరిష్కారలు చేస్తున్నా..

మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్

**కొత్తగూడ,జనవరి22,(డైలీ రిపోర్ట్):**

# సభ మధ్యలోనే వెళ్లిపోయిన అధికారులు

- అర్హుల పేర్లు లేకపోవడంతో అధికారులపై గ్రామస్థుల ఆగ్రహం
- అధికారులను నిలదీసిన ప్రజలు





**అనంతగిరి,జనవరి22,(డైలీ రిపోర్ట్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలు, రేషన్ కార్డులు,ఆత్మీయ భరోసా,రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళను,అర్హులైన వారందరికీ అందజేయాలనే, బుధవారం 22వ తారీఖున అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నారు దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ ఘర్షణకు దారితీసింది. అర్హుల పేదలకి ప్రభుత్వ ఉద్యోగులు,భూస్వాముల కుటుంబాల పేర్లు లిస్టులో రావడంతో ఒక్కసారిగా అధికారులపై గ్రామస్థులు విరుచుకుపడ్డరు. గ్రామ ప్రజలు గ్రామసభలో గతంలో సంక్షేమ పథకాలకు అప్లై చేసుకున్న లబ్దిదారుల లిస్ట్ ను అధికారులు గ్రామస్తులకు చదివి వినిపించారు.దీంతో గ్రామస్తులు తమ పేర్లు రాలేదని అనర్హుల పేర్లు వచ్చాయని, భూస్వాములకే, ధనవంతులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారి పేర్లు వస్తున్నాయని అధికారులను ప్రశ్నించడంతో గందరగోళం నెలకొన్నది.దీంతో అధికారులు అర్హులు ఎవరైనా ఉంటే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అయినా వినకుండా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు గ్రామస్తులకు వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుష్మ, టెక్నికల్ అసిస్టెంట్ అంజిరెడ్డి, గ్రామ కార్యదర్శి నరేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి ప్రతినిధి,జనవరి 22:(డైలీ రిపోర్ట్):**

తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని తన కుమారులు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ లతో కలిసి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు అందుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు కార్పొరేటర్ ని ఆలయ ప్రాంగణంలో శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కలకాలం సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండేలా దీవెనలు అందించాలని, అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని ఏడుకొండల వెంకటేశ్వరున్ని వేడుకున్నట్లు తెలిపారు.

# శంకర్‌పల్లి పట్టణంలో ఆర్టీసీ లాజిస్టిక్ విస్తృత ప్రచారం



**శంకర్పల్లి జనవరి 22:(డైలీ రిపోర్ట్):**

శంకర్ పల్లి పట్టణంలో తెలంగాణ ఆర్టీసీ లాజిస్టిక్ విభాగం రంగారెడ్డి రీజియన్ ATM శ్రీ రవీందర్ ఆదేశానుసారం రంగారెడ్డి రీజియన్ లాజిస్టిక్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ భాను ప్రసాద్, విశ్వనాథ్ గౌడ్, చంద్రయ్య, వసంత్ గౌడ్ మరియు శంకర్ పల్లి లాజిస్టిక్ ఏజెంట్ మల్లేష్ పట్టణంలోని దుకాణ సముదాయాలలో లాజిస్టిక్ సర్వీస్ గురించి అన్నీ షాప్ లలో ప్రచారం చేయడం జరిగింది.. మరి ముఖ్యంగా హైదరాబాద్ జంట నగరాలలో గల హోమ్ డెలివరీ సర్వీస్ గురించి వినియోగదారులకు వివరించడం జరిగింది..ఆర్టీసీ లాజిస్టిక్ వినియోగదారులు గౌతమ్ ఫ్యాన్సీ, క్లాత్ అండ్ జనరల్ స్టోర్ యజమానులు గౌతమ్, విక్రమ్ ఆర్టీసీ లాజిస్టిక్స్ సర్వీస్ చాలా బాగుందని తమ సంతోషాన్ని తెలియజేస్తూ, ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.